# మీరు ఏమి చేయగలరు

1. **సంకేతాలు తెలుసుకోండి.** మా సూచిక కార్డులను ఆర్డర్ చేయండి, ఇవి 17 భాషలలో కీలక సంకేతాలు జాబితా చేయబడిన ఈ కార్డులు అనుకూలమైన మనీ పర్సు- సైజులో ఉన్నాయి. మీరు ఈ కార్డులను మీ స్థానిక ప్రదేశంలో పంపిణీ చేయవచ్చు. మేము తొలి రెస్పాండర్లకు మరియు ఆరోగ్య సంరక్షణ సరఫరాదారుల కోసం సిద్ధంచేయబడిన సూచిక కార్డులు కూడా రూపొందించాము. ఇక్కడ మరింత తెలుసుకోండి: *www.dhs.gov/bluecampaign*.

2. **సలహాలను రిపోర్టు చేయండి**. మానవ వ్యాపార బాధితులు అని మీకు అనిపించే ఎవరైనా మీకు తారసపడితే, లేదా మీరు చట్టం అమలు చేసే పనిలో ఉండి, మీ ప్రాంతములోని HSI తో సంబంధం ఏర్పరచుకోవాలనుకుంటే, **HSI టిప్‌లైన్ ను సంప్రదించండి:**

   - **కాల్ చేయండి (866) 347-2423** (యు.ఎస్. & కెనడా నుండి ఉచిత ఫోను)
   - **కాల్ చేయండి (802) 872-6199** (ప్రపంచంలో ఎక్కడి నుండి అయినా ఛార్జీ చెల్లింపు ఫోను)
   - లేదా,సలహాలను ఆన్‌లైన్‌లో ఇక్కడ రిపోర్టు చేయండి *www.ice.gov/tips* (ఇంటర్నెట్‌లో ఎక్కడి నుండి అయినా)

   మానవ వ్యాపారం గురించి సలహాలను అందుకోవడానికి మరియు వెంటనే లీడ్స్ దేశవ్యాప్తంగా మరియు ప్రపంచవ్యాప్తంగా డ్యూటీలో ఉన్న మానవ వ్యాపారం పరిశోధకులకు చేరవేయడానికి ఉత్తమ శిక్షణ పొందిన చట్టం అమలు చేసే నిపుణులు రోజుకు 24 గంటలు, వారానికి 7 రోజులు అందుబాటులో ఉంటారు. అజ్ఞాత సలహాలను ఆన్‌లైన్ ఫారంలో మరియు ఉచిత ఫోను ద్వారా రిపోర్టు చేయవచ్చు.

   **నేషనల్ హ్యూమన్ ట్రాఫికింగ్ రిసోర్స్ సెంటర్ (NHTRC) కి 1-888-373-7888 కు కాల్ చేయండి:**

   - సహాయం పొందండి మరియు మీ ప్రాంతంలోని సర్వీసు సరఫరాదారునితో సంబంధం ఏర్పరచుకోండి
   - సంభావ్య మానవ వ్యాపార కార్యకలాపం పై సమాచారం అందించడానికి, లేదా
   - శిక్షణ, సాంకేతిక సహాయం లేదా వనరులను అభ్యర్థించటం ద్వారా మరింత నేర్చుకోండి.

   దేశంలో ఎక్కడి నుండైనా, రోజులో 24 గంటలు, వారానికి 7 రోజులు, ఏడాదిలో ప్రతిరోజు కాల్స్‌కు జవాబివ్వడానికి అందుబాటులో ఉన్న ఒక జాతీయ ఉచిత ఛార్జీ హాట్‌లైన్ NHTRC. NHTRC చట్టం అమలు చేసే లేదా దేశంలోకి అనుమతించే అధికార సంస్థ కాదు, ఇది ఒక ప్రభుత్వేతర సంస్థచే నడపబడుతున్నది.

3. **మీ ప్రాంతంలో ఉన్న హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్స్ (HSI) గురించి తెలుసుకోండి.** HSI ప్రత్యేక ఏజెంట్లు మరియు బాధితుల సహాయ నిపుణులు మీ ప్రాంతంలో మానవ వ్యాపారానికి సంబంధించి పని చేస్తున్న వారితో సంబంధం ఏర్పరచుకోవడానికి HSI టిప్‌లైన్‌కు కాల్ చేయండి, మీకు సంయుక్తంగా పరిశోధించవలసిన కేసు ఏది లేకపోయినప్పటికీ ముందే వారితో సంబంధాలు ఏర్పరచుకోండి. లీడ్స్ అభివృద్ధిచేయడానికి మరియు కేసు సమాచారం మరియు నిఘా పంచుకోవడానికి వారితో కలిసి పనిచేయండి.

4. **మీ ప్రాంతం లోని టాస్క్ ఫోర్స్ గురించి తెలుసుకోండి**. మానవ వ్యాపార టాస్క్ ఫోర్స్‌లలో ఫెడరల్, రాష్ట్ర, స్థానిక, గ్రామ మరియు గిరిజన చట్టం అమలు చేసే అధికారులు మరియు న్యాయవాదులతోపాటు బాధితులకు సేవలు అందించే ఎన్‌జిఓలు ఉంటారు. మీ ప్రాంతంలో మానవ వ్యాపార టాస్క్ ఫోర్స్ ఉందో లేదో తెలుసుకోవడానికి సందర్శించండి *www.bja.gov*. ఒకవేళ ఉంటే, సంబంధాలు ఏర్పరచుకోండి మరియు వారి ప్రయత్నాలకు సహాయం చేయండి.

5. **మీరు సొంతంగా అవగాహన పొందండి మరియు మీ సహోద్యోగులకు అవగాహన కల్పించండి**. ఒకవేళ మీరు చట్టం అమలు చేసేవారైతే, మీరు మరింత ప్రభావవంతంగా పనిచేయటంలో సహాయపడగల వివిధ ఇంటర్వ్యూ మరియు పరిశోధనాత్మక వ్యూహాలను మా ఉచిత కంప్యూటర్ ఆధారిత, ఇంటరాక్టివ్ శిక్షణ శోధిస్తుంది. సందర్శించండి: *www.fletc.gov/training/programs/human-trafficking-training-program*. మీరు తొలి రెస్పాండర్ లేదా ఆరోగ్య సంరక్షణ నిపుణులు అయితే, మా సాధారణ ఆన్‌లైన్, ఇంటరాక్టివ్ శిక్షణ తీసుకోండి మరియు మా తొలి రెస్పాండర్ వీడియో చూడండి. సందర్శించండి: *www.dhs.gov/bluecampaign*.

6. **Blue Campaign వెబ్‌సైట్‌ను సందర్శించండి**. మరింత శిక్షణ, సామగ్రులను వ్యాపించేందుకు, బాధితుల సహాయ సామాగ్రులు మరియు మానవ వ్యాపారాన్ని అంతం చేయడానికి జరిగే పోరాటంలో చేరటం ఎలా అనేదాన్ని గురించి సమాచారం కోసం, సందర్శించండి: *www.dhs.gov/bluecampaign*. ఫేస్‌బుక్ లో మమ్మల్ని "కోరుకోండి" : *www.facebook.com/bluecampaign*. లేదా మమ్మల్ని ఈ అడ్రసులో సంప్రదించండి *BlueCampaign@hq.dhs.gov*.

బాధితులను గుర్తించటం
చట్టం అమలు చేసేవారు, తొలి రెస్పాండర్ మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణులు



# మీరు ఏమి చేయగలరు?

*బాధితులను గుర్తించటం మరియు మానవ వ్యాపారపు అనుమానాస్పద కేసులను రిపోర్టు చేయటం*

BLUE CAMPAIGN
One Voice. One Mission. End Human Trafficking.™

# మీరు ఏమి చేయగలరు?

## *బాధితులను గుర్తించటం మరియు మానవ వ్యాపారపు అనుమానాస్పద కేసులను రిపోర్టు చేయటం*

## బాధితులు మామూలుగా కనిపిస్తారు

మీరు మామూలుగా మీ విధులలో ఉన్న సమయంలో మీకు ఒక సంభావ్య మానవ వ్యాపార బాధితులు తారసపడవచ్చు. మానవ వ్యాపార బాధితులు మన సముదాయములో ఉన్నారు. గృహ అలజడి కాల్స్ సమయంలో; మసాజ్ పార్లర్లు, బార్లు మరియు స్ట్రిప్ క్లబ్‌ల సంఘటనలకు ప్రతిస్పందించేటప్పుడు లేదా సాధారణ ట్రాఫిక్ స్టాప్‌ల సమయంలో కూడా బాధితులు చట్టం అమలు అధికారుల దృష్టికి వస్తారు. తొలి రెస్పాండర్లు మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణులు అత్యవసర పరిస్థితులలో లేదా ఆసుపత్రులలో లేదా డాక్టరు కార్యాలయాలలో రోగులకు చికిత్స చేస్తున్నప్పుడు సంకేతాలను గమనించవచ్చు. ఆరోగ్య మరియు భద్రత తనిఖీ అధికారులకు బాధితులు రెస్టారెంట్లు, కర్మాగారాలు, నిర్మాణ సైట్లు లేదా పొలాలలో పనిచేస్తూ కనిపించవచ్చు.

## మానవ వ్యాపార బాధితులు ఏ వయస్సు, జాతి, లింగం లేదా యు.ఎస్. పౌరులతో సహా ఏ దేశానికి చెందినవారైనా కావచ్చు

వారికి చట్టబద్ధమైన వలస స్థితి ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు. బాధితులు న్యాయసమ్మతమైన మరియు న్యాయసమ్మతం కాని శ్రామిక రంగాలలో కనిపిస్తారు; కొందరు మంచి జీతం గల ఉద్యోగం యొక్క తప్పుడు వాగ్దానాలు లేదా ప్రేమ పేరుతో కూడా ప్రలోభపెట్టబడి ఉంటారు. అప్పుడప్పుడు, వారు ఇంట్లో పనిచేసే నౌకర్లు, పొలం లేదా కర్మాగారం లేదా ఇతర రకాల బలవంతపు చాకిరీకి లేదా వాణిజ్యపరమైన లైంగిక పనుల (వ్యభిచారం) లోకి బలవంతంగా లేదా నిర్బంధించి తీసుకురాబడతారు. ఫెడరల్ చట్టం ప్రకారం, వాణిజ్యపరమైన లైంగిక పనుల లోకి తేబడిన ప్రతి మైనరు మానవ వ్యాపారం యొక్క బాధితులే.

## మానవ వ్యాపారులు ఎలా పనిచేస్తారు

మానవ వ్యాపారం చేసేవారు, సామాజిక రక్షణ తక్కువ లేదా అసలు లేని వ్యక్తులను లక్ష్యం చేసుకుంటారు. వారు ఆర్థిక ఇబ్బంది, గృహహింస, ప్రకృతి వైపరీత్యాలు లేదా రాజకీయ అస్థిరత్వంతో సహా వివిధ కారణాలతో హానికి గురయ్యే స్థితిలో ఉన్న వ్యక్తుల కోసం చూస్తారు. మానవ వ్యాపారం చేసేవారు బాధితులను వలలో వేసుకోవడానికి వివిధ వ్యూహాలను ఉపయోగిస్తారు, ఇందులో హింస లేదా హింసాత్మక బెదిరింపులతోపాటు మానసికంగా లొంగతీసుకోవటం ఉంటాయి. ఈ మానసిక అఘాతం ఎంత అధికంగా ఉంటుందంటే అనేకమంది తమను తాము బాధితులుగా గుర్తించక పోవచ్చు లేదా సహాయం కోరలేక పోవచ్చు, అదీ అధిక సార్వజనిక ప్రదేశాలలో కూడా.

## మానవ వ్యాపారం సంకేతాలు

కీలక సూచికలను గుర్తించటం ఒక ప్రాణాన్ని కాపాడగలదు. బాధితులను గుర్తించటంలో ఇది మొదటి అడుగు. క్రింద ఇవ్వబడిన అన్ని సూచికలు ప్రతి మానవ వ్యాపార పరిస్థితిలో ఉండవు. ఏదైనా సూచిక ఉండటం లేదా లేకపోవడం అనేది మానవ వ్యాపారానికి తప్పనిసరిగా రుజువు కాదు.

ఒకవేళ మీరు చట్టం అమలు చేసే వారైతే, ఒక పరిశోధనలో కలసి పనిచేయడానికి, లేదా ఒక సలహాను రిపోర్టు చేయడానికి మీ ప్రాంతంలో ఉన్న హోమ్‌ల్యాండ్ సెక్యూరిటి ఇన్వెస్టిగేషన్స్ (HSI) ఫీల్డ్ అధికారి లేదా మానవ వ్యాపార టాస్క్ ఫోర్స్‌ను దయచేసి కలవండి. మానవ వ్యాపారాన్ని పరిశోధించటం మరియు ఆ వ్యాపారం చేసేవారిని అరెస్టు చేయటం HSI బాధ్యత. మీ సూపర్‌వైజర్లకు తెలియజేయడానికి మరియు తగిన స్థానిక అధికారులను నియమించడానికి మీరు పాటించవలసిన సంస్థ-నిర్దిష్ట ప్రోటోకాల్ ఉండవచ్చు. మీరు తొలి రెస్పాండర్ అయితే, దయచేసి ఒక సలహాను రిపోర్టు చేయండి. మీ మరియు బాధితుల రక్షణ అతి ప్రధానం. **మీరు చట్టం అమలు చేసే అధికారి అయితే తప్ప, ఎప్పుడూ ఒక సందేహాస్పద మానవ వ్యాపారితో నేరుగా తలపడే ప్రయత్నం చేయకండి లేదా బాధితులను మీ సందేహాలతో అప్రమత్తం చేయకండి.**

### శ్రామిక లేదా సర్వీసు సూచికలు

- వ్యక్తి ఒక పనికోసం నియమించబడి మరో పనిచేయడానికి బలవంతపెట్టబడ్డారా?
- ఆరోపించబడ్డ అప్పులు తీర్చడానికి వ్యక్తి యొక్క జీతాన్ని జప్తు చేసుకోబడుతున్నదా?
- ఆ వ్యక్తి లైంగిక కార్యకలాపాలు చేయడానికి బలవంతపెట్టబడ్డారా? ఆ వ్యక్తి వాణిజ్య లైంగిక కార్యకలాపాల్లో ఉపయోగించబడుతున్న బాలలా?
- ఆ వ్యక్తి చాలా ఎక్కువ మరియు/లేదా అసాధారణ గంటలు పనిచేస్తారా?
- ఆ వ్యక్తి పరిస్థితికి లేదా వారు చేస్తున్న పనికి తగినంతగా కాకుండా దుస్తులు ధరించారా?

### నియంత్రణ సూచికలు

- ఆ వ్యక్తివద్ద అతని లేదా ఆమె గుర్తింపు మరియు ప్రయాణ దస్తావేజులు ఉన్నాయా; లేకపోతే, దస్తావేజులు ఎవరి నియంత్రణలో ఉన్నాయి?
- ఆ వ్యక్తి ఏమి మాట్లాడాలో తర్ఫీదు ఇవ్వబడినట్లు కనిపిస్తున్నారా? వారు పరిస్థితిని నియంత్రిస్తున్నట్లు అనిపించే మరొక వ్యక్తి వెంట ఉన్నారా?
- ఆ వ్యక్తి లేదా వారి కుటుంబం హానికలిగించబడతారని బెదించబడ్డారా?
- ఆ వ్యక్తి భయం, జంకు లేదా అణకువతో ఉన్నారా?
- ఆ వ్యక్తి దేశం నుండి బహిష్కరించడం లేదా చట్టపరమైన చర్య తీసుకోవటం జరుగుతుందని బెదిరించబడ్డారా?
- వ్యక్తి తికమక, భయంతో ఉన్నారా లేదా మానసిక లేదా శారీరక హింసకు గురైన సంకేతాలు చూపుతున్నారా?
- ఆ వ్యక్తి స్వేచ్ఛగా మిత్రులు లేదా కుటుంబాన్ని సంప్రదించగలరా?
- ఆ వ్యక్తి స్వేచ్ఛగా ఇతరులతో కలిసిమెలిసి ఉండటానికి లేదా మతపరమైన సేవలకు వెళ్లడానికి అనుమతించబడతారా?

### జీవన పరిస్థితుల సూచికలు

- ఆ వ్యక్తి వద్ద వ్యక్తిగత సామాన్లు లేవా లేదా ఒక అస్థిరమైన జీవనాధార పరిస్థితి ఉన్నట్లు కనిపిస్తున్నారా?
- ఆ వ్యక్తికి కదలిక స్వేచ్ఛ ఉందా? ఆ వ్యక్తి తాను నివసించే ప్రదేశం నుండి స్వేచ్ఛగా వెళ్లిపోగలరా? అహేతుకమైన భద్రతా చర్యలు ఉన్నాయా?
- ఆ వ్యక్తికి ఆహారం, నీరు, నిద్ర, వైద్య సంరక్షణ లేదా ఇతర జీవన అవసరాలు అందకుండా చేయబడ్డాయా?

### ప్రయాణ సూచికలు

- ఆ వ్యక్తికి అతని లేదా ఆమె అంతిమ గమ్యస్థానం తెలుసా? లేదా వారు అక్కడకు ఎలా చేరతారు?
- వ్యక్తికి ఆ అంతిమ గమ్యస్థానంలో వారిని ఎవరు కలుస్తారో అతనికి లేదా ఆమెకు తెలుసా?
- ఒక బిడ్డ తన సొంత తల్లిదండ్రులు లేక సంరక్షకులు కానట్లు అనిపించేవారితో కలసి ప్రయాణం చేస్తున్నదా?

### వైద్య సూచికలు

- ఆ వ్యక్తికి గాయపు మచ్చలు, కాలిన గాయాలు, విరిగిన శరీర భాగాలు లేదా ఇన్ఫెక్షన్లు ఉన్నాయా?
- ఆ వ్యక్తి అతని లేదా ఆమె వైద్య చరిత్ర తెలియజేయడానికి నివారించబడ్డారా లేదా పరిమితపరచబడ్డారా?
- ఆ వ్యక్తి మూత్రవ్యవస్థకు సంబంధించిన ఇబ్బందులు, కటిసంబంధమైన నొప్పి, గర్భం లేదా గుద ప్రాంత గాయంతో బాధపడుతున్నారా?
- ఆ వ్యక్తి ఏదైన దీర్ఘకాలిక వెన్ను, వినికిడి, గుండె కండరాలు మరియు నాళాలు లేదా శ్వాస సమస్యలు అనుభవిస్తున్నారా?
- ఆ వ్యక్తికి తక్కువ నేత్ర దృష్టి లేదా కంటి సమస్యలు ఉన్నాయా?
- ఆ వ్యక్తి పోషకాహార లోపముతో ఉన్నట్లు లేదా తీవ్ర దంత సమస్యలతో ఉన్నట్లు కనిపిస్తున్నారా?

BLUE CAMPAIGN
One Voice. One Mission. End Human Trafficking.™